















హాస్టల్ నుంచి విద్యార్థులను తీసుకెళ్తున్న తల్లిదండ్రులు

బస్టాండ్ ఆవరణలో..

కిటకిటలాడుతున్న నగర బస్టాండ్ ఆవరణ

సంక్రాంతికి సొంతూరుకు..

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు తమ సొంత ఊర్లకు బయలు దేరారు. హాస్టల్‌లో ఉన్న తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం నుంచే హాస్టళ్ల వద్ద బారులు తీరారు. విద్యార్థులంతా జిల్లా కేంద్రం నుంచి వారి స్వస్థలాలకు పయనమయ్యారు. దీంతో ప్రధాన బస్టాండ్, రైల్వే స్టేషన్‌లు రద్దీగా మారాయి. పాఠశాలలకు 12 తేదీ నుంచి 17 వరకు సర్కారు సెలవులు ప్రకటించింది. దీంతో 18న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి.

(ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)




అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, చిత్రంలో సీపీ కల్మేశ్వర్

హరితహారం లక్ష్యసాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో హరితహారంపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్షించారు. పోలీసు కమిషనర్ కల్మేశ్వర్, డీఎఫ్‌వో వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారిగా హరితహారం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదం నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేందుకు చొరవ చూపాలన్నారు. దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని నిర్ణీత గడువులోపు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. 2023-24 సంబంధించి లక్ష్యాల సాధన కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ హరితహారం అమలుతీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కలను గమనిస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు రూపొందించాలన్నారు. మొక్కలకు జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని సూచించారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో ముడిపడిన హరితహారం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాల సాధనకై అంకితభావంతో కృషి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. నాటాల్సిన మొక్కల లక్ష్యాన్ని, నర్సరీల ద్వారా పంపిణీ చేసే మొక్కలతో కలపకుండా విడివిడిగా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. పోలీసు శాఖకు మొక్కలు పెంచేందుకు వీలుగా సరిపడా స్థలం లేనందున నగర శివారులో 5 ఎక రాల రిజర్వు ఫారెస్టు ఏరియాను కేటాయిస్తామని ఆ స్థలంలో మొక్కలు నాటేందుకు చొరవ చూపాలని డీఎఫ్‌వో వికాస్ మీనా కోరారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు డీసీపీ జయరాం, జడ్పీ సీఈవో గోవింద్, డీపీవో జయసుధ, డీఆర్‌డీవో చందర్ పాల్గొన్నారు.

- జిల్లాలో కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు
- అర్హులకు పంపిణీ చేయక నిరుపయోగంగా ఉన్న వైనం
- పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరుతున్న ఇళ్లు
- కొత్త ప్రభుత్వమైనా కేటాయించాలని కోరుతున్న పేదలు





డబుల్ వృథా!

నిరుపయోగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు

నిజామాబాద్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు వృథాగా దర్శనమిస్తున్నాయి. పేదలకు పంపిణీ చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఇళ్ల నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా పేదలకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటి వరకు అర్హులకు ఇళ్ల పంపిణీ చేయలేదు. ఐదేళ్లకు పైగా గడుస్తున్నా నిర్మించిన ఇళ్లను కేటాయించలేదు. ఇళ్లు శిథిలావస్థకు చేరుతున్నా కనీసం పట్టించు కోలేదు. ఎన్నోమార్లు ఈ ఇళ్ల కోసం పేదలు ఆందోళనలు నిర్వహించినా అధికారులు మాత్రం పంపిణీ చేయలేదు. జిల్లాలో బాన్సువాడ నియోజకవర్గం మినహా ఇతర నియోజకవర్గాల్లో నామమాత్రంగా పంపిణీ చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసిన ఇళ్లను రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైనా పట్టించుకొని పేదలకు కేటాయించాలని పలువురు కోరుతున్నారు. వివిధ సంఘాలు, పార్టీల నేతలు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎనిమిదేళ్ల క్రితం మంజూరు

జిల్లాలో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల కోసం ఎనిమిదేళ్ల క్రితం డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేసింది. నియోజకవర్గాల వారీగా కేటాయింపులను చేసింది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 15వేల 304 ఇళ్లను మంజూరు చేసింది. బోధన్ నియోజకవర్గానికి 1712, బాన్సువాడకు 4వేల 988, నిజామాబాద్ రూరల్‌కు 1564, నిజామాబాద్ అర్బన్‌కు 2వేల 330, ఆర్మూర్‌కు 2వేల 130, బాల్కొండ 2వేల 580 ఇళ్లను మంజూరు చేసింది. జిల్లాలో ఈ ఆరు నియోజకవర్గాల్లో మంజూరైన మొత్తం ఇళ్లల్లో 12వేల 908 ఇళ్లకు టెండర్లను పిలిచారు. వారితో అగ్రిమెంట్ చేస్తున్నారు. మున్సిపాలిటీల పరిధిలోని ఇళ్లకు 5లక్షల 20వేలు, గ్రామీణ ప్రాంతంలోని ఇళ్లకు 5లక్షల 4వేల రూపాయలుగా నిర్ణయించారు.

12,908 ఇళ్లకు టెండర్లు

జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో 12వేల 908 ఇళ్ల టెండర్లు కాగా, 3వేల 461 ఇళ్లు మొదలు కాలేదు. జిల్లాలోని 9వేల 265 ఇళ్లను నిర్మాణం మొదలు పెట్టగా వీటిలో 6వేల 162 ఇళ్లను పూర్తిచేశారు. మిగతా ఇళ్లు నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయి. వీటిలో బాన్సువాడ నియోజకవర్గంలో నిర్మాణమైన 3వేల ఇళ్లల్లో దాదాపు 2500 ఇళ్లకు పైగా పంపిణీ చేశారు. నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజక వర్గాల పరిధిలో కొన్ని ఇళ్లను పంపిణీ చేశారు. మిగతా నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ చేయలేదు.

జిల్లాకు రూ.397 కోట్ల కేటాయింపు

జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం 397 కోట్ల రూపాయలను వెచ్చించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను చేశారు. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో ఎక్కువ ఇళ్లను పంపిణీ చేశారు. మిగతా నియోజకవర్గాల్లో నిర్మాణం అయిన ఇళ్లను పంపిణీ ఎక్కువ మొత్తంలో చేపట్టలేదు. పలు దఫాలు ఆయా నియోజకవర్గాల పరిధిలో పేదలను గుర్తించేందుకు సర్వేలు నిర్వహించారు. ఆధార్ సీడింగ్ చేశారు. పేదల లిస్టును తయారు చేశారు. కొంతమందికే పంపిణీ చేయడం వల్ల ఇబ్బందులు వస్తాయని నిలిపివేశారు. కోట్ల రూపాయల ధనాన్ని వృథా చేశారు. నిర్మాణం చేసి ఏళ్లతరబడి వదిలివేయడం వల్ల ఇళ్లు దెబ్బతిన్నాయి.

అర్బన్ పరిధిలో 648 ఇళ్ల నిర్మాణం

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో 648 ఇళ్ల నిర్మాణం 38.2కోట్లతో ఐదేళ్ల క్రితం చేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు మాత్రం కేటాయించలేదు. నాగారంతో పాటు కొత్త కలెక్టరేట్ పక్కనే ఈ ఇళ్ల నిర్మాణం కొనసాగించారు. డబ్బులు వెచ్చించిన ఫలితం మాత్రం లేదు. ఇప్పటి వరకు కేటాయింపులు చేయకపోవడం వల్ల నాగారంలోని ఇళ్ల పరిస్థితి ఘోరంగా మారింది. నిర్మాణం చేసి ఎవరికి ఇళ్ల కేటాయింపు చేయకపోవడం వల్ల ఆ ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. బాల్కొండ నియోజకవర్గం పరిధిలో 1072 ఇళ్ల నిర్మాణం చేసిన వీటిలో 800 ఇళ్ల వరకు కేటాయింపులను చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 336 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినా లబ్ధిదారులకు కేటాయించలేదు. బోధన్ నియోజకవర్గంలో 951 ఇళ్లు పూర్తయినా కొద్దిమందికి మాత్రమే కేటాయింపులను చేశారు. నిజామాబాద్ రూరల్ పరిధిలో వంద ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా లబ్ధిదారులకు కేటాయించారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరిట కేటాయించాలని వేడుకోలు

జిల్లాలో నిర్మాణమైన ఇళ్లలో సుమారు 2వేల ఇళ్ల వరకు ఇప్పటికి ఈ ఆరు నియోజకవర్గాల్లో ఉన్నాయి. ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కింద నిర్మాణమైన ఈ ఇళ్లను కేటాయింపులు చేయాలని పేదలు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇళ్లు వృథాగా ఉండటం వల్ల డబ్బులు వెచ్చించిన లాభం లేని పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో పేదలు ఆయా నియోజకవర్గాల పరిధిలోని నేతలను కలుస్తూ తమకు కేటాయించాలని కోరుతున్నారు. పలు సంఘాల నేతలు కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులను కలుస్తూ తమకు ఇళ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెట్టి సమీక్షించడంతో పాటు ప్రస్తుతం నిర్మాణమైన ఇళ్లను పేదలకు కేటాయిస్తే ఉపయోగపడే అవకాశం ఉంది. అధికారులు మాత్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కింద వీటిని కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణం దశలో ఉన్న ఇళ్లను నిలిపివేయగా నిర్మాణమైన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించనున్నారు. ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుంటే పేదలకు ఇళ్ల పంపిణీ జరిగే అవకాశం ఉంది.





- నోరూరిస్తున్న ఉత్తరాది పిండి వంటలు
- జిల్లా వాసులకు రుచి చూపిస్తున్న రాజస్థానీలు

సంక్రాంతి స్పెషల్

రాజస్థానీ గెవర్

సుభాష్‌నగర్, జనవరి 11: గెవర్ ఇదో కొత్త రకం పదార్థం. తెలంగాణ వాసులకు పరిచయం లేని తీపి పదార్థం. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వాసులకు సైతం నోరూరిస్తోంది. సంక్రాంతి పండగ వస్తే తెలుగు వారికి పండి వంటలు ఎంత ప్రాముఖ్యత ఉందో రాజస్థానీలకు గెవర్ స్వీట్ అంత ప్రాముఖ్యమైంది. జిల్లా కేంద్రంలో రాజస్థానీ కుటుంబాలు ఉండడంతో ఇక్కడ కొందరు వ్యాపారులు ప్రత్యేకంగా ఈ స్వీటును తయారు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ గేట్ పక్కనే ఉన్న గణపతి దేవాలయం వద్ద రాజు అనే వ్యాపారి ప్రత్యేకంగా తయారు చేస్తున్నాడు. సంవత్సరంలో కేవలం జనవరి 1 నుంచి 15 వరకు మాత్రమే లభిస్తుంది. ఉత్తరాది వారు తమ బంధువులకు ఈ ప్రత్యేకమైన స్వీట్లను బహుమతిగా ఇస్తుంటారు. నెయ్యితో తయారు చేసే ఈ స్వీటు అంటే రాజస్థానీలకు భలే ఇష్టం. జిల్లా కేంద్రంతో పాటు నిర్మల్, అదిలాబాద్, బాసర, భైంసా, నాందేడ్ ప్రాంతాల నుంచి కూడా ఈ గెవర్ కోసం వస్తుంటారు. ఈ సీజన్‌లోనే సుమారు 5 నుంచి 6 క్వింటాళ్ల గెవర్‌ను విక్రయాలు సాగుతాయి. ఈ స్వీటు రూ.400 నుంచి రూ.600 మధ్య ఉంటుంది. నెయ్యితో తయారు చేసిన స్వీటు రూ.600, మామూలు స్వీటు రూ.400 విక్రయిస్తున్నారు. వీటితో పాటు కేసరి పేణి, నువ్వుల గజక్ రోల్, తిల్లి పాపడ్, గజక్ లాంటి వెరైటీ స్వీట్లను వీరు తయారు చేసి విక్రయిస్తున్నారు. సంప్రదాయ వంటకంగా ఉండే గెవర్‌తో పాటు అనేక వంటకాలను జిల్లా వాసులకు వీరు రుచి చూపిస్తున్నారు.







పక్క జిల్లాల నుంచి కూడా వస్తారు : రాజు, వ్యాపారి

ఉత్తరాదికి చెందిన మేము కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నాం. మా సంప్రదాయ వంటలైన గెవర్, తిల్లిపాపడ్, గజక్‌లను ప్రతీ సంవత్సరం ప్రత్యేకంగా తయారు చేసి అందుబాటులో ఉంచుతున్నాం. జనవరి మొదటి వారం నుంచి సంక్రాంతి వరకు మాత్రమే దొరికే ఈ పిండి వంటల కోసం జిల్లా వారే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా వస్తున్నారు.



వడ్డె ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

వడ్డె ఓబన్న ధైర్యసాహసాలు గొప్పవి

- ఓబన్న జయంతిలో కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: స్వాతంత్ర పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్యసాహసాలు గొప్పవని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఇతర శాఖల అధికారులు, పలు సంఘాల ప్రతినిధులు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర సమర యోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఆయా సంఘాల ప్రతినిధులు దండివెంకటేశ్, నగేష్, శంకర్, ఎం.రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

విశ్వనాథ్ - కూకట్‌పల్లి | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి

డిచ్‌పల్లి, జనవరి 11 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిచ్‌పల్లి మండలం లోని 34గ్రామాల ప్రజాపాలన ధరఖాస్తులు జిల్లాలోనే 100శాతం కంప్యూటీకరణ పూర్తి చేసినట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మొత్తం 18,090 ధరఖాస్తులు రాగ, వాటిని 45కంప్యూటర్ అపరేటర్లతో ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయించినట్లు వారు తెలిపారు. సంక్రాతి సెలవుల సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈ ప్రక్రియను వేగవంతం చేశారని ఎంపీడీవో, ఎంపీవో తెలిపారు. కంప్యూటీకరణ పూర్తి చేసి డిచ్‌పల్లి జిల్లాలోనే మొదటి స్థానంలో ఉందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

● 55రకాల వంటకాల ప్రదర్శన


విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

డొంకేశ్వర్, జనవరి11: సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లాలోనే మొట్టమొదటి సారిగా డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వంద మంది విద్యార్థులు 55రకాల అధునిక సాంప్రదాయ వంటకాలను తయారు చేసి 28 స్టాళ్ళ ద్వారా ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఉత్సహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కుమార్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థి దశ నుంచే ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల బిజినెస్ మేనేజ్‌మెంట్ స్కిట్స్ డెవలప్‌మెంట్ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాయచందు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాబెరబేగం, మంజుల, విజయలక్ష్మీ, ఎస్ఎంసీచైర్మన్ హరి, రాము, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

కోటగిరి, జనవరి 11 : దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ పేర్కొన్నారు. పొతంగల్ మండలం లోని కల్లూర్, కొడిచర్ల గ్రామాలలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ నినాదంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నవ భారత నిర్మాణంలో అమృత కాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. బీమా, ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పోషణ్ అభియాన్ సేవలు పొందాని, చిన్న పిల్లల్లో పోషకాహార లోపం అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతి, ఏపీవో గంగారాం, పంచాయతీ కార్యదర్శి అనిత, ఏఈవో సుప్రియ, హెల్త్ సూపర్‌వైజర్ సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా నగర అధ్యక్షుడిగా ధర్మరాజు

నిజామాబాద్ అర్బన్, జనవరి 11 : ట్రస్మా అర్బన్ అధ్యక్షుడిగా స్టార్ వరల్డ్ పాఠశాల చైర్మన్ ధర్మరాజు ఎన్నికయ్యాడు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం నిర్వహించిన ఈ ఎన్నికల అధికారిగా మామిడాల మోహన్, పరిశీలకుడిగా జిల్లా అధ్యక్షుడు జయసింహాగౌడ్, కార్యదర్శి జనార్ధన్, కోశాధికారి నిత్యానందలు వ్యవహరించారు. అధ్యక్ష స్థానానికి ధర్మరాజు, అనుమల క్రాంతి పోటీ పడగా ఓటింగ్‌లో ధర్మరాజు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఎ.శ్రీనివాస్, కోశాధికారిగా నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తామని జిల్లా అధ్యక్షుడు జయసింహాగౌడ్ తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు జయసింహాగౌడ్‌ను ఈ సందర్భంగా కమిటీ ఘనంగా సన్మానించింది. నగరంలో ప్రైవేటు పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు ధర్మరాజు తెలిపారు.

'సిరికొండ సమస్యలను పరిష్కరించాలి'

సిరికొండ జనవరి 11 : మండల కేంద్రమైన సిరికొండ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని కోరారు.



PVR INOX: CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

AMB CINEMAS GACHHIBOWLI

PRASADS MULTIPLEX NTR GARDENS

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | MUKTA CINEMAS A2 MJR CINEMAS - NARAPALLI

MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | AAA CINEMAS AMEERPET | TIVOLI SECUNDERABAD

MOVIE MAX: AMR MALL - MOULALI

PVR S2 CINEMAS {Warangal} | ASIAN SRIDEVI {Hanamkonda, Warangal} | ASIAN USHA PRASAD {Nizamabad} | PVR VENU MALL {Nizamabad} | MUKTA A2 CINEMAS SRINIVASA {Karimnagar} | PVR CINEMAS {Armoor}.

పూర్తయిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్



అభయహస్త దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో

కమ్మర్‌పల్లి,జనవరి 11: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తుల నమోదు పూర్తయిందని ఎంపీడీవో సంతోష్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 2వ తేదీ వరకు వారం రోజుల పాటు కమ్మర్‌పల్లి మండలంలో అభయహస్తం దరఖాస్తులను ఆయా గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు లబ్ధిదారుల నుంచి ఐదు గ్యారెంటీ పథకాలకుగాను ఎంపీడీవో, తహసీల్దార్ రెండు టీంలుగా వివిధ పథకాలకుగాను 12489 దరకాస్తులను స్వీకరించామన్నారు. కాగా ఈ నెల 5వ తేదీ నుంచి దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రారంభంకాగా ఈరోజు వరకు తన టీంకు సంబంధించిన 6వేల దరఖాస్తుల నమోదు పూర్తయిందని ఎంపీడీవో సంతోష్‌రెడ్డి తెలిపారు. కాగా తహసీల్దార్ అంజనేయులు టీంకు సంబంధించిన దరఖాస్తుల ఆన్‌లైన్‌నమోదు గురువారానికి పూర్తి అయినట్లు తెలిపారు. కాగా చివరిరోజు గురువారం డాటా అన్‌లైన్ ఎంట్రి ప్రక్రియను ఎంపీడీవో సంతోష్ రెడ్డి పరిశీలించారు.

19న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ఖిల్లా, జనవరి 11: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 19న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణాధికారి ఏ.గోవింద్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావ్ అధ్యక్షత వహిస్తారన్నారు. శుక్రవారం ఉదయం 10.30గంటల నుంచి జిల్లా పరిషత్ సమావేశ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, జిల్లా పరిషత్ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని సీఈవో తెలిపారు.

నేడు కాశీ విశ్వనాథ ఆలయంలో ముగ్గుల పోటీలు

డిచ్‌పల్లి,జనవరి 11: డిచ్‌పల్లి బస్టాండ్ పక్కన గల కాశీవిశ్వనాథ ఆలయంలో సంక్రాంత్రి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తునట్లు నిర్వాహకులు తెలిపారు. నేడుఉదయం 1గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని మంచి ముగ్గులకు మంచి బహుమతులు అందజేస్తారని పాల్గొన్న ప్రతీఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయబడు తోందని నిర్వాహకులు తెలిపారు. మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



సేయింట్ జేవియర్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకల దృశ్యం



విజయ్ హైస్కూల్‌లో పొంగలి తయారు చేస్తున్న ప్రిన్సిపాల్ కవిత



విద్యార్థులకు పతంగులను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని వర్నిరోడ్‌లో గల సేయింట్ జేవియర్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను పల్లెవాతావరణం ఉట్టిపడేలా నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులతో ఆటలు, హరిదాసులపాటలు, బోగిపండ్లు, పిండివంటలు, బోగి మంటలతో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి పండుగను పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పుష్ప, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

● నవ్యభారతి పాఠశాలలో

నగర శివారులోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. విద్యార్థులందరికి ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌టీ లత, వైస్ ప్రిన్సిపల్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: మండల కేంద్రంతో పాటు మండలంలోని చింతకుంట గ్రామంలోని నలంద విద్యానిలయంలో విద్యార్థులతో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నలంద విద్యానిలయం కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి విద్యార్థులతో భోగి మంటలు, రంగోలి ముగ్గులు, వేషధారణ, గంగిరెద్దుల నాటికలు, నృత్యం చేయించి అలరించారు. విద్యార్థులతో గాలి పటాలు ఎగరవేయించారు. ఈ సంబరాల్లో ప్రభుత్వ పాఠశాలు, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కమ్మర్‌పల్లిలోని మిసిమి, శ్రీవిద్యాసాయి, కృష్ణవేణి, విజ్ఞాణజ్యోతి, ఉన్నతపాఠశాల తదితర పాఠశాలల్లో విద్యార్థులు గురువారం పోటీపడి రంగురంగుల ముగ్గుల పోటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు వేసిన రంగురంగుల ముగ్గులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు బాలి రవిందర్, గంగారెడ్డి, చిలుక గంగాప్రసాద్, గుండోజి దేవేందర్, హైస్కూల్ హెచ్‌ఎం పసుపుల సాయన్న ఉపాధ్యాయులు పరిశీలించి ఉత్తమంగా వేసిన ముగ్గులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు ప్రకటించి అందజేశారు. కాగా శ్రీవిద్యాసాయి విద్యార్థినిలకు ముగ్గులు, విద్యార్థులకు కైట్ ఫెస్టివల్ నిర్వహించి బహుమతులు అందజేశారు.

పెర్కిట్: ఆర్మూర్ పట్టణంలోని విజయ్ హైస్కూల్‌లో గురు వారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సి పాల్ కవిత దివాకర్ సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ఉపాధ్యా యునిలు విద్యార్థినిలతో కలిసి బోగి మంటలు, పొంగలి, పిండి వంటలు వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులు వేశారు. ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముప్కాల్: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పాఠశాలలో రంగోళి కార్యక్రమం నిర్వహించారు. గురువారం ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, బాల్కొండ మండలంలోని వేంకటేశ్వర మథర్‌థెరిస్సా పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని మంచిప్ప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోటా పోటీగా ముగ్గులు వేశారు. సంక్రాంతి సంప్రదాయాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో సంస్కృతిని కలిపించేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు, వీడీసీ పెద్దలు పేర్కొన్నారు. ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకునేలా వేశారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో గల పాఠశాలలలో గురువారం సంక్రాంతి సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కస్తూర్బ బాలికల గాంధీ ఆదర్శ పాఠశాల, తొర్లికొండ ప్రైమరీ పాఠశాల, నారాయణపేట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలతో పాటు హరిదాసు కీర్తనలు, కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ధర్పల్లి గ్రామంలో గల లిటిల్ హార్ట్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను విద్యార్థులతో కలిసి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, సాధన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ 14 విడత ప్రజావేదిక



ఉపాదిహమి ప్రజావేదికలో మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ సాయన్న

పిట్లం జనవరి 11: మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం 14వ విడత ప్రజా వేదిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గురువారం ప్రజావేదిక సమావేశంలో 2023-2024 సంవత్సర ఉపాధి పనులను డీఆర్పీలు చదివి వినిపించారు.మండలంలో రూ.1కోటి 86 లక్షల పనులు జరినట్లు నివేదికలు అధికారులు చదివి వినిపించారు.ధర్మారం, బుర్నాపూర్ ఆయా గ్రామాలలో ఉపాధి పనులలో సరైనా హాజరు వేయకుండా బిల్లులు తీసుకున్నారని వివరించారు.ఆయా గ్రామాలలో పనులలో జరిగిన పనులను ప్రజావేదికలో వివరించారు.గ్రామాల లో హరితహారం మొక్కల పెంపకం, గుంతలు తవ్వడం, కూలీలకు పనులపై హాజరుపట్టికలలో కూలీల హాజరు తప్పు వేయడం,ఆయా అంశాల ను డీఆర్పీలు సమావేశంలో తెలిపారు డీఆర్‌డీవోపీడీ సాయన్న మాట్లాడుతూ ఉపాధిహామీ పనులలో ఆక్రమానికి పాల్పడిన వారికి రికవరి చేయిస్తామని, ప్రతీ గ్రామంలో కూలీలకు పనులు కల్పిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ కవిత, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశం, ఎంపీవో బ్రహ్మం, ఏపీవో శివకుమార్, మండల అధికారులు ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన ఉత్సవాలకు తరలిన సౌత్‌క్యాంపస్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జనవరి 11: మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ యువజన ఉత్సవాలకు భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానందా జయంతిని పురస్కరించుకుని మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12నుండి 16వరకు నాసిక్‌లో జరిగే యువజన ఉత్సవాలకు ఎన్‌ఎస్‌ఎస్-5 యూనిట్‌కు చెందిన శివకుమార్, పవన్ తరలివెళ్లడం జరిగిందన్నారు. ఈ యువజన ఉత్సవాల్లో నిర్వహించే సాంస్కృతిక పోటీలు, ఫుడ్ ఫెస్టివల్, యువకళాకారుల క్యాంపు, సాహస కృత్యాలలో వీరు పాల్గొంటారని తెలపారు. ఈ మేరకు యువజన ఉత్సవాలకు వెళ్లిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ అంజయ్య, అధ్యాపకులు మోహన్‌బాబు, నాగరాజు, శ్రీనివాస్, వీరభద్రం, రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పక్కాగా అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో బట్టు రాజేశ్వర్

ముప్కాల్, జనవరి11: పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెను ప్రకారం పక్కగా అందించాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ ఆదేశించారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం పక్కగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విద్యార్థులకు మెనుప్రకారం వారికి మూడు రోజులు కోడిగుడ్లు, తప్పనిసరి మధ్యాహ్న భోజనంలో ఉండేలా చూడాలని లేదంటే చర్యలు చేపడతామని సూచించారు. జడ్పీ, ఉన్నత పాఠశాలలు ఉన్నాయని సుమారు ఐదు వేల మంది విద్యార్థులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వచ్చే విధంగా ప్రోత్సహించడంతో పాటు పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువగా వస్తారని భావించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాయని, 1నుంచి 8వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం, 9, 10తరగతులకు రాష్ట్ర ప్రభుతవం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు కఠినంగా ఉన్నాయని ఇవీ అమలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల గోడలపై పాత మెను కాకుండా కొత్త మెను వివరాలు రాయించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంట చూసిన తర్వాతనే విద్యార్థులకు పంపించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన కమిటీ ఏర్పాటు చేయాలని, వంట ఏజెన్సీల బియ్యంతో పాటు ఇతర సరుకులు విద్యార్థుల కమిటీ సమక్షంలో తూకం వేసి ఇస్తున్న వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.

● మధ్యాహ్న భోజనం తనిఖీ

కోటగిరి: మండలంలోని ఎత్తొండ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీటీసీ కొట్టం మనోహర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారిగా మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించకుండా చూడాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో డైనింగ్ హాల్ ఏర్పాటుకు కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు షాహీద్, ఉపాధ్యక్షులు ఖదర్, నాయకులు గంగాధర్ రావు దేశాయ్, తయబ్, రఫీ,తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

డిచ్‌పల్లి, జనవరి 11: శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి నూతన ఉత్సవవిగ్రహల ఊరేగింపుతో పాటు అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు నేడు ఉదయం 10గంటల నుంచి ధర్మారంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం సమూదాయం నుంచి ప్రారంభమవుతోందని ఈశోభాయాత్రకు మహిళలు మంగళహారతులతో హాజరుకావాలని ఆలయ కమిటీ చైర్మన్ రావుల బ్రహ్మానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కన్నుల పండుగగా జరిగే ఈ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



జలాల్‌పూర్‌లో జొన్న పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి

ముప్కాల్, జనవరి11: బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామంలో యాసంగి పంటలైన మొక్కజొన్న పంటలను గురువారం మండల వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి పరిశీలించి సస్యరక్షణ చర్యలపై వివరించారు. జొన్నలో పెనుబంక నివారణకు రైతులు డైమితయేటు 400మిల్లీ మీటర్లు, తయేమిత్రాక్సైటమ్ 80గ్రాములు, ఎసిపెట్ 300గ్రాములు, 200 లీటర్ల నీటిలో కలుపుకొని ఎకరానికి పిచికారి చేయాలని ఆయన వివరించారు. బంకకారు తెగులు నివారణకు కార్బెండజియం 200గ్రాములు, మాంకోజెల్, కార్బెండజిమ్ 250గ్రాములు 200లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింబారెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మిట్టపల్లి క్రీడాకారులు

డిచ్‌పల్లి, జనవరి 11: స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీలకు మిట్టపల్లి పాఠశాల క్రీడకారులు శ్రీతిక, మణితేజ, ఎంపికయ్యారని ఉపాధ్యాయుడు సుశీల్‌కుమార్, వ్యాయమా ఉపాధ్యాయులు మార్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ నెల 16నుంచి 18వరకు సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్ క్రీడామైదానంలో జరగనున్న 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్-14 బాలబాలికల టోర్నమెంట్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టపల్లి క్రీడాకారులు శ్రీతిక, మణితేజాలు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వీరిని జాతీయ స్థాయికి ఎంపికయ్యేల ప్రతిభ చూపాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యర్శి వినోద్, ఉపాధ్యా యుడు రాజశేఖర్, రాఘవేందర్, బాలరాజు, శ్రీధరచార్యులు, పీఈటీ గంగామోహన్ లు అభినందించారు.

17 నుంచి డీఈఈ సెట్ రెండో విడత కౌన్సెలింగ్

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: డీఈఈ సెట్ 2023కు సంబంధించి డీఈఎల్‌ఈడీ 2023-25 బ్యాచ్ కొరకు రెండవ విడత సర్టిఫికెట్ల పరిశీలన మరియు వెబ్‌ఆప్షన్ల కోసం అభ్యర్థులు ఈనెల 17న సంబంధిత డైట్ కళాశాలలో హాజరుకావాలని జిల్లావిద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఎల్‌ఈడీ, డీపీఎస్‌ఈ కోర్సుల కోసం ర్యాంకుల ప్రకారం అభ్యర్థులు వెబ్ ఆధారిత కళాశాలల ప్రాధాన్యతను ఈనెల 18నుంచి 22 వరకు సమర్పించాలని, 25న సీట్ల కేటాయింపు ఉంటుందని, జనవరి 26 నుంచి 29 వరకు ఫీజు చెల్లింపు, ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

పక్షుల వేటగాళ్ల పట్టివేత



పక్షుల వేటగాళ్ల పట్టివేత దృశ్యం

వర్ని, జనవరి 11 : వర్ని మండల కేంద్రంలో గురువారం ఇద్దరు వ్యక్తులు పక్షుల వేటలో విషపు పదార్థాలు కలిపి కాకులకు ఎరగా వేసి వేటాడుతుండగా స్థానికులు పట్టుకున్నారు. కాకులను పట్టుకుని ఏం చేస్తారని ప్రశ్నించారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఘటన స్థలానికి అటవీ శాఖ వర్ని డిప్యూటీ రేంజ్ అధికారి బాబు ఘటన స్థలానికి చేరుకున్నారు. కాకులకు విష పదార్థాలు కలిపి ఎక్కడికి తీసుకువెళుతున్నారని ప్రశ్నించారు. మృతి చెందిన కాకుల పట్టివేతపై వన్య ప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మృతి చెందిన కాకీలను ఎక్కడికి తీసుకెళుతున్నారని, ఏం చేస్తారని పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నామన్నారు.

బైక్ అదుపుతప్పి కింద పడి ఒకరి మృతి

● బంధువుల అంత్యక్రియాలకు వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి

జక్రాన్‌పల్లి, జనవరి11:మండలంలోని మునిపల్లి గ్రామంలో 63వ జాతీయరహదారిపై గురువారం సాయంత్రం రోడ్డుప్రమాదంలో మునిపల్లి గ్రామానికి చెందిన గుడ్ల సురేష్(47) అక్కడికక్కడే మృతిచెంది నట్టు ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపారు.ఎస్సై సురేష్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. మునిపల్లి గ్రామంలో బంధువు మృతి చెందగా గుడ్ల సురేష్ అంత్యక్రియాలకు వచ్చామని తెలిపారు. అంత్యక్రియాల్లో పాల్గొని తిరిగి బైక్‌పై ఆర్మూర్ వెళ్తుండగా జాతీయ రహదారిపై బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న బండరాయిపై పడ్డారని ఎస్సై తెలిపారు. దీంతో తీవ్రగాయాలు కావడంతో గుడ్ల సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

లారీ, ఆటో ఢీ

● నలుగురికి గాయాలు

మోపాల్, జనవరి 11: మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంజర్ గ్రామ సమీపంలో గురువారం ఉదయం ఆటోను లారీ ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మీసాల శేఖర్ నలుగురు విద్యార్థులను ఎక్కించుకొని కంజర్ గ్రామ సమీపంలో ఉన్న ఓ విద్యానికేతన్ హైస్కూల్‌లో విద్యార్థులను దింపి స్కూల్ దగ్గరలోనే రోడ్డుపైకి వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టడంతో బోల్తా పడింది. ఆటో డ్రైవర్ మీసాల శేఖర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ కృష్ణ, ఒడిస్సాకు చెందిన ఇద్దరు కార్మికులు మహానంద్, సుశీల్‌దేవ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న మోపాల్ ఎస్సై గంగాధర్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థులు ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే తీవ్ర విషాదం నెలకొనేదని అక్కడున్న గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక బట్టీల లారీ డ్రైవర్లు అతివేగం, అజాగ్రత్తగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామస్థులు మండిపడుతున్నారు.



లారీ, ఆటో ఢీకొన్న దృశ్యం

రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ గేమ్స్‌లో జిల్లా విద్యార్థికి గోల్డ్‌మెడల్

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ గేమ్స్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఎలక్ట్రికల్ విద్యార్థి కార్తిక్ షాట్‌పుట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిగా బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీరాంకుమార్ తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ పోటీలను నిర్వహించారు. జిల్లాకు చెందిన విద్యార్థి గోల్డ్‌మెడల్ సాధించడంపై ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు క్షేత్ర పర్యటన



పంటను పరిశీలిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

సిరికొండ జనవరి 11: విద్యాభ్యాసంతో పాటు పంటలను సాగుచేడ మేలా అని తెలుసుకోవడానికి గురువారం మోడల్ స్కూల్ విద్యార్థులు క్షేత్ర సందర్శన చేశారు. వృత్తి విద్యాభ్యాసంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు పంట చేనులోకి వెళ్లి రైతులతో విద్యార్థులు మాట్లాడి ఏఏపంట సాగు విధానం ఎలాఉంటుందో అడిగి తెలసుకున్నారు.ఉపాధ్యాయులు జాడి సాయివినయ్ ఆధ్వర్యంలో విద్యార్థులు పంటల పరిశీలనకు వెళ్లారు.తైవాన్ జామ సాగు చేయడం వల్ల కలిగే లాభాలను రైతును అడిగి తెలుసుకున్నారు.ఆర్గానిక్ ఎరువులతో పంటలను సాగు చేయడం వల్ల అనేక అనార్థాలను దూరం చేసినట్లు అవుతోందని ఉపాధ్యాయులు సాయివినయ్ తెలిపారు.

సీజ్ చేసిన ఇసుక వేలం

రెంజల్,జనవరి11: మండలంలోని నీలా గ్రామంలో అక్రమంగా డంప్ చేసిన నాలుగు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయం నందు డంప్ చేసిన ఇసుకను గురువారం తహసీల్దార్ రాంచందర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలంలో 8మంది సభ్యులు పాల్గొనగా యంచ గ్రామానికి చెందిన రాజు 10,500రూపాయలకు వేలంలో ఇసుకను కొనుగోలు చేశారు. వేలంలో కొనుగోలు చేసిన ఇసుకను తరలించాలని వేలం నిర్వాహకుడు రాజుకు తహసీల్దార్ సూచించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

చైనా మాంజా పట్టివేత

నవీపేట,జనవరి11: మండల కేంద్రంలో గురువారం గాలిపటాలు విక్రయించే దుకాణంలో చైనామాంజాను పట్టుకోవడం జరిగిందని ఎస్‌ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. సుమారు రూ.2వేల విలువైన నిషేధిత చైనా మంజాను పట్టుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చైనామంజాను విక్రయించడం చట్టరీత్యానేరమని ఆయన పేర్కొన్నారు.

● కోడిపందెలు ఆడితే చర్యలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలో ఎక్కడా కోడి పందెలు ఆడినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌ఐ యాదగిరి గౌడ్ హెచ్చరించారు. కోడి పందెలు ఆడడం నిషేధమని, ఎక్కడైన ఆడినట్లు తెలిస్తే తమకు సమామాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు.

గాలిపటాల దుకాణదారులకు అవగాహన

మోస్రా,జనవరి11: మోస్రా మండలంలోని పతంగుల మాంజాలు అమ్మే దుకాణాలపై తనిఖీ చేపట్టారు. ఫారెస్ట్ రీజినల్ ఆఫీసర్ పద్మారావు ఆదేశాల మేరకు బీట్ ఆఫీసర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి అవగాహన కల్పించారు. కేవలం దారంతో మాత్రమే పతంగులు ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ ప్రభాకర్, బీట్ ఆఫీసర్ దుకాణదారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సీడీపీవో

రెంజల్,జనవరి11: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సీడీపీవో జానకమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఒకటవ సెంటర్, 3వ, 4వ సెంటర్‌లను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా రాణితో కలిసి తనిఖీ నిర్వహించారు. కేంద్రాల్లోని అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు సమయపాలన పాటించాలని, టైంటెబుల్ ప్రకారం ప్రీస్కూల్, మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఫుడ్ స్టాక్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సురేఖ, సుజాత, రాణి, తదితరులున్నారు.

నలంద పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్

పెర్కిట్, జనవరి11: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో గురువారం మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈసం దర్భంగా విద్యార్థులు మ్యాథ్స్‌లోని కఠినమైన ప్రశ్నాలకు సులువుగా సమాధానాలు తెలియపర్చేలా గణితశాస్త్రంలో ఉన్న మేళకువలకు సంబంధించిన పలురకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. భవిష్యత్‌లో కాంపిటేటీవ్ పరీక్షలలో విజేతగా నిలబడానికి తోడ్పడు తోందని పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మోపాల్, జనవరి 11:స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మోపాల్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి సెలవులు శుక్రవారం నుంచి ఉండడంతో ఒక రోజు ముందుగానే స్వామి వివేకానంద జయంతిని విద్యార్థుల సమక్షంలో ఉపాధ్యాయులు జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద చూపిన అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్‌రాజు, ఉపసర్పంచ్ రవి, చిన్నయ్య, ఉపాధ్యాయులు నరేష్, గోవింద్,కృష్ణవేణి,చంద్రకళ, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: వివేకానంద జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో విజేత లకు గురు వారం బహుమ తులను అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జె మ్స్ అధ్యక్షుడు భూలోకం విజయ్ కాంత్‌రావు మాట్లాడుతూ వివేకానంద ఆలోచనలతో యువత ముందుకు సాగాలని అన్నారు. భారత దేశంలో అ త్యంత ప్రతిభావంతులైన తత్వవేత్తలు, సంఘసంస్కర్తలలో ఒకరు వివేకా నందుడని అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణమట్, నిజామాబాద్ ఇన్‌చార్జి సాయిప్రసాద్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్‌రావు, ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాహుల్

బోధన్ రూరల్, జనవరి 11: బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాహుల్ నియామితులయ్యాడని డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్ తెలిపారు. ఆర్ఎంవోగా డాక్టర్ అబ్దుల్ రహీం నియామకమైనట్లు ఆయన గురువారం తెలిపారు.

డాటా ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలి

బోధన్ రూరల్, జనవరి11: ప్రజాపాలన డాటా ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలని హైదరాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం బోదన్ పట్టణంలోని డాటా ఎంట్రీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా ప్రజలు చేసిన దరఖాస్తు ఫారాలను పకడ్బందీగా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. డాటా ఎంట్రీలో ఎటువంటి తప్పులు ఉండకుండా చూడాలన్నారు. ఆయన వెంట బోధన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితదరులు ఉన్నారు.

'సెల్‌టవర్ నిర్మాణ పనులను నిలిపి వేయాలి'

ఎడపల్లి, జనవరి11: మండల కేంద్రంలోని 9వ వార్డులో ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ నిర్మాణపనులను నిలిపి వేయాలని కోరుతూ గురువారం 9 వార్డు ప్రజలు ఎంపీవో సుభాష్ చంద్రబోస్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము నివాసం ఉంటున్న ఇళ్లకు ఆనుకొని ఇప్పటికే 4 సెల్ టవర్లు నిర్మించారని, వాటివల్ల వచ్చే రేడియేషన్ ఏర్పడడం వల్ల చిన్నపిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని, ఇప్పుడు అవి కాకుండా మరో సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. గత సంవత్సరం మార్చి 21న సెల్‌టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చినా పంచాయతీ సిబ్బంది నేటి వరకు స్పందించ లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సెల్‌టవర్ నిర్మాణ పనులను నిలిపి వేయాలని కోరుతూ వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో కట్కం చిన్న సాయిలు, కట్కం అరుణ్, కట్కం శ్రావణ్, కట్కం సాయిలు, తదితరులు ఉన్నారు.

ఏఆర్ ఎస్సై దేవిసింగ్‌పై వేటు?

ఖిల్లా, జనవరి 11:జిల్లా కేంద్ర హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్‌ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దేవిసింగ్‌పై ఉన్నతాధికారులు వేటు వేసినట్లు తెలిసింది. నగరంలోని నాల్గో టౌన్‌లో గత మూడు నెలల క్రితం నమోదైన ఓ కేసులో వివాదాలు ఎదుర్కొన్నట్లుగా భావించి ఆయను బాద్యుడిగా చేసి సస్పెండ్ చేసినట్లు సమాచారం. దేవిసింగ్ తనయుడు ఇతరులతో జరిగిన గొడవకు సంబంధించి దేవిసింగ్ పరిధి దాటి వివాదంలో తలదూర్చడంతో ఆయనపై సస్పెన్షన్ విధించినట్లు సమాచారం.ఈ విషయమై సంబంధి శాఖ ఉన్నతాధికారులను సంప్రదించగా ధ్రువీకరించలేదు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు



సిరికొండ సమీపంలో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

సిరికొండ జనవరి 11: మండల కేంద్రం నుంచి ఎదురెదురుగా వేగంగా వస్తున్న కారును తప్పించబోయిన ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు దిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం నాడు సిరిసిల్ల నుంచి సిరికొండకు ఆర్టీసీ బస్సు వస్తుంది. ఇదే సమయంలో సిరికొండ నుంచి అతి వేగంగా చీమన్‌పల్లి వైపు వెళ్తున్న కారు ఎక్కడ ఢీకొడుతుందోనని భావించిన ఆర్టీసీ డ్రైవర్ బస్సును రోడ్డు చివరికి తిప్పగా అదుపు తప్పి రోడ్డు దిగింది. బస్సు అతి వేగంతో వెళ్తున్నందున భారీ ప్రమాదం తప్పింది. ఏమాత్రం బస్సు వేగంగా ఉన్న బోల్తా పడి ప్రయాణికులకు బారీ ప్రమాదం జరిగి ఉండేదని ప్రయాణికులు అన్నారు. కొంత మంది ప్రయాణికులకు స్వల్పంగా దెబ్బలు తగిలినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ చాక చక్యం వల్ల భారీ ప్రమాదం తప్పిపోయిందని ప్రయాణికులు అన్నారు.

CLASSIFIEDS

పేరు మార్పిడి

జి.సునంద అలియాస్ అనాజి సునంద భర్త అనాజి శంకర్ నివాసం ఇ.నెం.9-7-93, గాజుల్‌పేట్, నిజామాబాద్, తెలంగాణ 503001 నా పేరును జి.సునంద నుండి అనాజి సునంద గా మార్చుకొనుచున్నాను. వైడ్ అఫిడవిట్ నెం. ఆర్ 878498 డేట్ 10-01-2024 కోర్ట్ ఆఫ్ తెలంగాణ అడిషనల్ జుడీషియల్ మెజిస్ట్రేట్, ఫస్ట్‌క్లాస్, నిజామాబాద్ ఫర్ ఆల్ ఫ్యూచర్ పర్పస్


AJZ

CHANGE OF NAME

I, ANIKESHI BHEEMANNA (OLD NAME) R/O. H.NO.7-2 MUPKAL (V), BALKONDA (M), NIZAMABAD DIST., T.S., HAVE CHANGED MY NAME AS ANIKESHI BHEEMAIAH S/O ANIKESHI POSHETTY (NEW NAME)

AJZ

Classifieds ఆంధ్రజ్యోతి మీ అభిమాన దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం ప్రతి రోజు... క్లాసిఫైడ్స్



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282

గృహలక్ష్మి లబ్ధిదారులకు తప్పుడు ప్రొసీడింగ్‌లు ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు

● కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

మోర్తాడ్, జనవరి11: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అనుచరులు గృహలక్ష్మి లబ్ధిదారులకు ఫేక్ ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజా భవన్‌లో విలేకరు లతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఓట్లు దండుకోవడానికి గృహలక్ష్మి ఫొటో దరఖాస్తు చేసుకున్న మహిళలకు ఫేక్ ప్రొసీడింగ్‌లు ఇచ్చారని, ఆ ప్రొసీడింగ్‌లపై సంబంధిత అధికారుల సంతకాలు గాని, ఆయా శాఖల ముద్రలు గాని ఏమి లేకుండా కేవలం జిరాక్స్ కాపీలను పంపిణీ చేసి ఓట్లు దండుకున్నారని ఆరోపిం చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మాజీఎంపీపీ గిర్మాజీ గంగాధర్, అడ్వకేట్ కుదురుపాక ప్రవీన్; తీగెల సంతోష్‌లు మాట్లాడారు. ఒక వైపు గృహలక్ష్మి లబ్ధిదారులు పెట్టుకున్న దరఖాస్తులు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మికి రూ.3లక్షలు ప్రకటించగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అలాంటిది లబ్ధిదారులకు అదనంగా రూ.2లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తోందని వివరించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులను మోసగించి మండల కేంద్రంలో ధర్నా చేయించారని ఆరోపించారు. లబ్ధిదారులు మండల స్థాయి అధికారుల వద్దకు వెళ్లి ఈ ప్రొసీడింగ్‌లను చూపించి నిధుల విషయమై అడుగగా ఈ సర్టిఫికేట్‌లపై సంతకాలు లేవని, మాకు సంబంధం లేదని కరఖండిగా చెప్పారని నాయకులు వివరించారు. ఒక వైపు లబ్ధిదారులను మోసగించ డమే గాక వారిని తప్పుదోవ పట్టించి ధర్నా చేయించడం ఏంటని సిగ్గు చేటన్నారు. గృహలక్ష్మికి పెట్టుకున్న లబ్ధిదారులే ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరికి రూ.5లక్షలు రావడానికి దరఖాస్తులు చేసుకున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దళిత బంధు లబ్ధిదారుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందని అన్నారు.ఈ సమావేశంలో గిర్మాజి గోపి, పుప్పాల అశోక్, జైడి గంగారాం, బద్దం రాజశేఖర్‌రెడ్డి, సుధీర్, సురేష్, జక్కం అశోక్, నరేష్, సురేష్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసలైన నిరుపేదలకు డబల్‌బెడ్ రూం ఇళ్లు అందలేదని, బాల్కొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గతంలో గృహనిర్మాణ మంత్రిగా ఉండికూడా పేద ప్రజలకు డబుల్‌బెడ్ రూం లు ఇవ్వలేదని అన్నారు. చివరకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత గృహలక్ష్మి పథకం ద్వారా దొంగ ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి అమాయక ప్రజలను రోడ్ల మీదకు తెచ్చి ధర్నాలు చేయించడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు బొదిరెస్వామి అన్నారు. ఈ సందర్భంగా బొదిరెస్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇందరమ్మ ఇళ్లపథకం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ఐదు లక్షలు మంజూరుచేసి ఇందిర మ్మ ఇళ్లను నిర్మించి ఇస్తోందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరపు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి వస్తోందని అన్నారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొరాడిరాజు, గోపాల్ నాయక్, పల్లె శేఖర్, నర్సయ్య, నవీన్, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ఎన్నికల ముందు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసి లబ్ధిదారులను బీఆర్ఎస్ నాయకులు మోసం చేయడమే కాకుండా వారిచే ధర్నాలు చేయించడం సిగ్గుచేటని కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పుడు ధ్రువపత్రాలు అందజేసి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి లబ్ధిదారుల ఓట్లుదండుకున్నరని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో డబుల్‌బెడ్ రూమ్‌లకు రూ.5లక్షలు ఇస్తామన ప్రకటించుకున్న ప్రశాంత్‌రెడ్డి రెండుసార్లు ఎన్నికై, గృహనిర్మాణశాఖ మంత్రిగా కొనసాగుతూ పదేళ్లగా నియోజికవర్గంలో కేవలం నాలుగు నుంచి ఐదువందల ఇళ్లను మాత్రమే నిర్మించి మోసం చేశారని ఆరోపించారు. ఎన్నిల నియమావళి అమలులో ఉండగా గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం సరికాదన్నారు. నిజంగా పేదలపట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల ఎందుకు కాలయాపన చేశారని ఆయన ప్రశ్నించారు. లబ్ధిదారులకు సమాధానం చెప్పాలన్నారు. సమావేశంలో నాయకులు పాలేపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: గృహలక్ష్మీ పథకం రద్దు పేరుతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండలంలోని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని గృహలక్ష్మీ పథకం రద్దుపై తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. లబ్ధిదారులకు గృహలక్ష్మీ మంజూరీకీ సంబంధిన ప్రొసిడింగ్ కాపీలపై కలెక్టర్ సంతకం గానీ, తహసీల్దార్ సంతకం గానీ లేవని ఒక పనికి రాని పేపర్ చేతులో పెట్టి బీఆర్ఎస్ పార్టీ ఓటు వేయించుకోవడానికి తెరలేపిం దని లబ్ధిదారులు దీన్ని గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలపై సలహాలు సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, ప్రజా కంఠక చర్యలకు దిగితే ఊరుకునేదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెపు గంగాప్రసాద్, రవి రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మోర్తాడ్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు బొదిరెస్వామి

సీఎం పేషీలో ఫిర్యాదుపై హసాకొత్తూర్‌లో ఆర్డీవో విచారణ



ఇందిరమ్మ కాలనీని పరిశీలిస్తున్న ఆర్డీవో వినోద్ కుమార్

కమ్మర్‌పల్లి, జనవరి 11: మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో చెరువు శిఖం భూములు, శ్మశానవాటిక రహదారి కబ్జాలకు గురవుతున్నాయని, మారుతీనగర్ కాలనీలో ఇందిరమ్మఇళ్లను అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని కనీస జీపి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని ఈ విషయమై విచారణ జరిపించాలని గ్రామానికి చెందిన రాజేశ్వర్ అనే వ్యక్తి ఇటీవల హైదరాబాద్‌లో సీఎంపేషీకి ఫిర్యాదు చేశాడు. ఆ విషయమై ఆర్మూర్ ఆర్డీవో వినోద్‌కుమార్ గురువారం హసాకొత్తూర్‌లో విచారణలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం జరుగుతున్న ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే ఇందిరమ్మఇళ్ల స్థలాలను పరిశీలించాలని పంచాయతీ కార్యదర్శి నరసయ్యకు ఆదేశాలు జారీ చేశారు. ఏలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేయకుండా చూడాలని, శ్మశాన వాటిక రహదారి స్థలం, చెరువు శిఖం భూములును ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సంయుక్త సర్వే చేయించాలని అక్కడే ఉన్న తహసీల్దార్ ఆంజనేయులు, సర్వేయర్ బాలకృష్ణను ఆదేశించారు. గ్రామంలో వ్యవసాయగిడ్డంగి నిర్మాణ స్థలాన్ని గ్రామస్థులు సంయుక్తంగా చర్చించుకోని తగు నిర్ణయం తీసుకోవాలని ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, ఫిర్యాదుదారుడు రాజేశ్వర్, అక్కడే ఉన్న గ్రామస్థులకు సూచించారు. కాగా దోబీఘాట్ వద్ద వృథాగాపడి ఉన్న మినీ గిడ్డంగిని వినియోగంలోకి తేవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శరత్ కుమార్,సర్వేయర్ బాలు, గ్రామస్థులు ఉన్నారు.

భూములు కోల్పోయిన రైతులందరికీ పరిహారం

నవీపేట,జనవరి11: బోధన్ మీదుగా భైంసాకు నూతనంగా వేస్తున్న 161బీబీ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భూములు కోల్పోయిన రైతులందరికీ తగిన పరిహారం చెల్లించడం జరుగుతుందని నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్ కుమార్ అన్నారు. గురువారం యంచలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యంచ గ్రామంలో కొంత మేర వ్యవసాయ భూమితో పాటు మరో 20ఇళ్ల వరకు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. బాధితులందరికీ ప్రభుత్వం తగిన పరిహారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 18న గ్రామంలో సర్వే చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధన్‌వాల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ మోహన్, ప్రవీణ్ కుమార్, తదితరులున్నారు.

వాహనాలు అద్దాలు ధ్వంసం

ఆర్మూర్‌టౌన్, జనవరి11: పట్టణంలోని పెద్దబజార్, కిందిబజార్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో పెద్దబజార్‌లో ఉన్న ఆటో, కారు అద్దాలతో పాటు కిందిబజార్‌లో రెండు కార్ల అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో వాహన యాజమానుదారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి, జనవరి 11: మండల కేంద్రంలోగల మోడల్ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ సాహెబ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఓసీ విద్యార్థులకు 200 రూపాయలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.125 ఫీజు చెల్లించాలన్నారు. ప్రవేశాలకు ఈనెల 12 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగతా వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలంగాణఎంఎస్.సిజిజి.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

డిచ్‌పల్లి: మండలంలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపాల్ గణేశ్‌కుమార్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. 5వతరగతి చదువు తున్న డిచ్‌పల్లి మండల విద్యార్థులు ఈఅవకాశం సద్వినయోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.ఈనెల12 నుంచి22 వరకు దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓసీలకురూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ.125ఫీజు చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

బాలికల పట్ల వివక్ష చూపడం అమానుషం

నవీపేట,జనవరి11: బాలికల పట్ల వివక్ష చూపడం అమానుషమని ఇన్‌చార్జి సీడీపీవో స్వర్ణలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమంపై ఓరియన్‌టేషన్ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో బాలురతో సమానంగా బాలికలను కూడా చూడాలని అన్నారు. బాల్య వివాహాలను నిరోధించాలని, బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బందికి ఒకరోజు ఒరియన్‌టేషన్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ స్వప్న, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు

సుభాష్‌నగర్, జనవరి 11: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా తుది జట్టును ఎంపిక చేసింది. సిద్ధిపేటలో జరుగనున్న రాష్ట్రస్థాయి 49వ కబడ్డీ పోటీలకు శిక్షణ శిబిరం అనంతరం జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు కబడ్డీ సంఘం అసోసియేషన్ కార్యదర్శి లింగయ్య తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే జట్లకు బుస్సాపూర్ గ్రామానికి చెందిన గోపిడి శ్రీనివాస్‌రెడ్డి క్రీడాదుస్తులను అందజేశారు. బాలుర జట్టులో చందు, అనిల్, నరేందర్, శివ, రాజేందర్, సత్య, సిద్ధార్థ, హర్షవర్ధన్, పండిత్, చంద్రమౌళి, సేవాదాస్, అభినయ్, బాలికల జట్టు విభాగంలో అధితి, రిత్విక, సిరివెన్నెల, గంగోత్రి, స్నేహ, పల్లవి, మౌనిక, కార్తికలు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమంలో సాయాగౌడ్, గంగాధర్, శ్రీను, జట్టుకోచ్‌లు పాల్గొన్నారు.

కోటగిరిలో మొరం టిప్పర్ల పట్టివేత

కోటగిరి,జనవరి11: కోటగిరి మండల కేంద్రంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను ఎస్ఐ సందీప్ పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా రాత్రివేళ మొరం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా మొరం, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టీయూ పీజీ ఇంటిగ్రేటెడ్ పరీక్షలు 23 నుంచి ప్రారంభం

డిచ్‌పల్లి,జనవరి 11: తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలలకు చెందిన పీజీ, ఇంటిగ్రేటెడ్ కోర్సులకు రెగ్యులర్ సెమిస్టర్ పరీక్షలు గతంలో ప్రకటించినట్లు ఈ నెల 20నుంచి ప్రారంభంకావాల్సి ఉండగా.. ఆపరీక్షలు ఈనెల 23నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారిని ప్రొ.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంఎస్సీ,ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, పీజీ 3వ సెమిస్టర్ పరీక్షలు, 5సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ఏపీఈ,పీసీహెచ్, ఐఎంబీఏ, 5,7,9వ సెమిస్టర్ రెగ్యులర్, పరీక్షలు జనవరి 23నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 2వరకు కొనసాగుతాయని పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్ సంప్రదించాలని సీవోఈ తెలిపారు.

ముగిసిన కాకతీయ క్రీడోత్సవ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: నగరంలోని కాకతీయ విద్యాసంస్థల అంతర్గత క్రీడాపోటీలు గురువారం ముగిశాయి. కాకతీయ క్రీడోత్సవ్ పేరుతో గత రెండు రోజులుగా నిర్వహించిన వివిధ క్రీడాపోటీలు ముగిసాయి. సుభాష్‌నగర్‌లోని కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల, ప్రగతినగర్‌లోని కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలల అంతర్గత క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్, మార్చ్‌ఫాస్ట్ తదితర పోటీలను నిర్వహించి గురువారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీడాపోటీలోనే కాకుండా చదువుల్లో, వివిధ అంశాలలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులకు స.హ చట్టంపై అవగాహన

ఎడపల్లి, జనవరి11: ఎడపల్లి గ్రామ శివారులోని బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై గురువారం స.హ చట్టం రాష్ట్ర నాయకులు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు చట్టం ఎలా వినియోగించాలి, ఎలాంటి ప్రశ్నలు అడగాలి, సమాజంలో విద్యావ్యవస్థలో ఇతర అన్ని రంగాలలో సమాచార హక్కు చట్టం ప్రత్యేకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుహాసిని, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు అబ్బులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన సాయి పారాయణం

ముప్కాల్, జనవరి11: మండల కేంద్రంలోని పడిలేచిన మర్రి చెట్టు వద్ద సాయి దేవస్థానంలో గురువారం సాయి పారాయణం ముగిసింది. నేడు సాయిపారాయణంలో భాగంగా పల్లకీసేవ, ప్రత్యేక పూజలు చేసిన నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

చేపూర్‌లో కారు ఢీకొని మహిళ మృతి

ఆర్మూర్‌టౌన్, జనవరి11: మండలంలోని చేపూర్ గ్రామశివారులో జాతీయరహదారి 44పై రోడ్డు దాటుతుండగా.. అదే గ్రామానికి చెందిన సురంపల్లి చంద్రకళ(33) అనే మహిళను కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు, కుటుంబసభ్యులు సమాచారం మేరకు.. గురువారం ఉదయం పెర్కిట్ నుంచి ఆటోలో వెళ్లి చేపూర్ వద్ద ఆటో దిగి రోడ్డు దాటే సమయంలో హైదరాబాద్ నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న కారు ఆమెను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి అన్న సుదర్శన్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబు తెలిపారు.

పండుగకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

బోధన్‌రూరల్, జనవరి 11: సంక్రాంతి పండుగ కోసం ఊర్లకు వెళుతున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోధన్ పట్టణ సీఐ వీరయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కోసం పట్టణ వాసులు తమ ఇంటికి తాళాలు వేసి వెళ్లే వారు విలువైన వస్తువులను ఇంట్లో పెట్టవద్దన్నారు. దొంగతనాలను నివారించేందుకు పోలీసు శాఖకు సహకారం అందించాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులపై అనుమానాలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇళ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం గాలిస్తుంటారని, కాలనీ వాసులు వీరిపై నిఘా పెట్టాలన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పక్కింటి వారికి , పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నేషనల్ ప్రీమియర్ అవార్డులో జిల్లావాసికి అవార్డు

నిజామాబాద్ అర్బన్, జనవరి 11: నేషనల్ ప్రీమియర్ అవార్డులో జిల్లాకు చెందిన రివర్స్‌గేర్ నవీన్‌కు జాతీయ స్థాయి అవార్డు వచ్చింది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్వహకులు నవీన్‌కు అవార్డును అందజేశారు. రివర్స్‌లో పాటలు పాడటంలో పేరుపొందిన నవీన్‌కు జాతీయ స్థాయిలో మూడవ సారి ఈ అవార్డును దక్కించుకున్నాడు. కాకతీయ విద్యాసంస్థల్లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తనదైన శైలిలో రివర్స్‌లో పాటలు పాడుతూ తనకంటూ ఓ ప్రత్యేకతను సాధించుకున్నాడు. వరుసగా మూడేళ్లుగా నేషనల్ ప్రీమియర్ లీగ్‌లో ఈ అవార్డు పొందడంపై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.130	రూ.200	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	రూ.135	రూ.205	రూ. 225





బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.63,650	రూ.58,600	రూ.760

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : గుంటూరు కారం (6.00, 9.20, 12.40, 4.00, 7.20, 10.40)
స్క్రీన్-2 : గుంటూరుకారం (6.20, 9.40, 1.00, 4.20, 7.40, 11.00)
స్క్రీన్-3 : గుంటూరుకారం (9.00, 12.20)
: సలార్ (6.45)
స్క్రీన్-4 : హనుమాన్ (9.00, 12.20, 3.40, 7.00, 10.20)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : గుంటూరు కారం (9.15, 12.30, 3.45, 7.00, 10.15)
స్క్రీన్-2 : హనుమాన్ (12.15, 6.45, 10.00)
: మేరి క్రిస్మస్ (హిందీ) (3.30)
స్క్రీన్-3 : గుంటూరు కారం (7.15)



దేవి : హనుమాన్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహల్ : గుంటూరు కారం (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : గుంటూరు కారం (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : గుంటూరు కారం (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్